
సాక్షి
నల్లగొండ
సోమవారం । 24 । జూలై । 2023



కొడుకా.. ఎక్కడున్నావురా?
కొడుకా.. ఎక్కడున్నా.. ఇంటికిరా అంటూ వాటర్‌ట్యాంకుతండాకు చెందిన ఓ గిరిజన కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. - 8లో



మూసీకి ఇన్‌ఫ్లో
వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో మూసీ ప్రాజెక్టుకు ఎగువ నుంచి ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. - 8లో



వాతావరణం
ఆకాశం మేఘావృతమై ఉంటుంది. భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నకిరేకల్: నకిరేకల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ సబ్జెక్ట్‌లు బోధించేందుకు అతిథి అధ్యాపకులను నియమించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.చంద్రశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్–1, జువాలజీ–1, మాథ్స్–1, ఇంగ్లిష్–1, తెలుగు–1 సబ్జెక్ట్‌లు బోధించుటకు ఆసక్తి గల, అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పీజీలో 55శాతం మార్కులు కలిగి ఉండాలని, సోమవారం నుంచి ఈ నెల 26లోపు కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

హాస్టళ్లలో కనీస వసతులు కల్పించాలి



మాట్లాడుతున్న బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జనార్దన్‌గౌడ్

నల్లగొండ రూరల్: జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో కనీస వసతులు కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండలోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వసతిగృహాల్లో సౌకర్యాలు సక్రమంగా లేక విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. పక్కా భవనాలు నిర్మించాలని, పూర్తిస్థాయిలో వార్డెన్లను నియమించాలన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం, బెడ్‌షీట్లు అందజేయాలన్నారు. బీసీ విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలు హాస్టళ్లను సందర్శించి విద్యార్థులు ఇబ్బందులను తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కారింగు నరేష్, ప్రధాన కార్యదర్శి రాజుయాదవ్, శేఖర్‌యాదవ్, సతీష్, రాములు, మహేష్, రవి, రమేష్, మల్లికార్జున్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న కంకణాల శ్రీధర్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇవ్వకుండా బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన మోసానికి నిరసనగా సోమవారం నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్‌లో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను దారిమళ్లించి పేదలను మోసం చేసిందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాలకు భారీ భవంతులు నిర్మించుకున్న కేసీఆర్ పేదలకు మాత్రం డబుల్ ఇళ్లు ఇవ్వడం లేదన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, నాయకులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, అయితరాజు సిద్ధూ, పోతెపాక లింగస్వామి, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ సెహగల్ జీవితం.. ఆదర్శప్రాయం



నివాళులర్పిస్తున్న ఐద్వా ప్రతినిధులు

మిర్యాలగూడ అర్బన్: లక్ష్మీ సెహగల్ జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి, సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన అన్నారు. ఆదివారం మిర్యాలగూడలో ఐద్వా ఆధ్వర్యంలో లక్ష్మీ సెహగల్ 11వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ లక్ష్మీ సెహగల్ జీవిత చరిత్రను భావితరాలకు తెలియచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు కొరివి పుష్ప, నేరెళ్ల కృష్ణవేణి, ఉమా, అచ్చమ్మ, వజ్రమ్మ, మానస, జ్యోతి, కలమ్మ, ఎల్లమ్మ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సదస్సును జయప్రదం చేయాలి



నల్లగొండ టీఎన్‌జీఓస్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న శ్రవణ్‌కుమార్

నల్లగొండ టూటౌన్: ఈనెల 25న నల్లగొండలోని టీఎన్‌జీఓస్ భవన్‌లో నిర్వహించే ఉమ్మడి జిల్లా ఉద్యోగుల సదస్సును జయప్రదం చేయాలని టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రవణ్‌కుమార్ కోరారు. ఆదివారం నల్లగొండలోని టీఎన్‌జీఓస్ భవన్‌లో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఉద్యోగులకు మంచి జరిగినప్పటికీ.. కొన్ని సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. నూతన పీఆర్‌సీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు. ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతోపాటు ఇతర సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని పేర్కొన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతోపాటు కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రతినెలా 5వ తేదీన జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సుకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి కంచనపల్లి కిరణ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేపూరి నరసింహాచారి, వెల్లంకి మాధవి, జయరావు, వి.భాస్కర్, లక్ష్మయ్య, సత్యనారాయణ, దుర్గ, జాఫర్ పాల్గొన్నారు.

బీజేపీ దుర్మార్గాలకు మణిపూర్ ఘటన పరాకాష్ట

- మంత్రి జగదీష్‌రెడ్డి ఆరోపణ



బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట: బీజేపీ దుర్మార్గాలకు మణిపూర్ ఉదంతం పరాకాష్టగా నిలిచిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అలజడులు సృష్టించి లబ్ధిపొందాలన్నది బీజేపీ వ్యూహంలో భాగంగా కనిపిస్తోందన్నారు. గడిచిన లోక్‌సభ ఎన్నికల్లో పుల్వామా ఉదంతమే ఇందుకు నిదర్శనమన్నారు. నిజానికి పుల్వామా ఉదంతం బీజేపీ సృష్టిగా ఆయన చెప్పారు. ఆదివారం సూర్యాపేట నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ శ్రేణుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి కశ్మీర్‌లో మరో రచ్చ సృష్టించేందుకు బీజేపీ కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా మోదీపై ప్రజల్లో మోజు తగ్గిందని, కర్ణాటక ఫలితమే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రధాని హోదాలో మోదీ చేసిన రోడ్ షోలకు జనామోదం లభించలేదన్నారు. ప్రధాని కాకముందు మోదీ ఎక్కడా రోడ్‌షో చేసిన దాఖలాలు లేవన్నారు. బీజేపీ విధానాలు సామాన్యులకే కాకుండా విద్యావంతులకూ నచ్చడం లేదన్నారు. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ బలహీన పడిందన్నారు. చెడగొట్టే వాడి కంటే ఏమీ చేయలేని వాడే బెటర్ అనుకొని అక్కడ కాంగ్రెస్‌ను ప్రజలు అక్కున చేర్చుకున్నారన్నారు. అనంతరం మంత్రి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు.

వరిసాగు కష్టమే!

రాచకాల్వకు మరమ్మతుల్లేక శాలిగౌరారం ప్రాజెక్టులోకి చేరని వరదనీరు



కనిష్ఠ స్థాయి నీటిమట్టంతో ఉన్న శాలిగౌరారం ప్రాజెక్టు



బీళ్లుగా కనిపిస్తున్న ఆయకట్టు భూములు

- కనిష్ఠ స్థాయికి పడిపోయిన రిజర్వాయర్ నీటిమట్టం
- ఇప్పటికే దాటిపోయిన నార్లు పోసే అదును
- బీళ్లుగానే వేలాది ఎకరాల భూములు
- అయోమయంలో ఆయకట్టు రైతులు

శాలిగౌరారం: శాలిగౌరారం ప్రాజెక్టు ఆయకట్టులో ఈ వానాకాలం వరిసాగు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే వరిసాగు సీజన్ ప్రారంభమైనా ప్రాజెక్టులో నీటిమట్టం కనిష్ఠ స్థాయికి చేరడంతో ఆయకట్టు పొలాలకు సాగుకు నీరందేది కష్టమేనని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. సుమారు రెండు దశాబ్దాలుగా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండుతూ ప్రతిఏటా రెండు పంటలకు సాగునీరందించిన శాలిగౌరారం ప్రాజెక్టు ఈ సంవత్సరం వానాకాలం పంటసాగుకు నీరందించలేని దుస్థితికి చేరుకోవడం గమనార్హం.

అక్రమంగా విద్యుత్ మోటార్ల ఏర్పాటుతో..

శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరందించే రాచకాల్వతోపాటు ప్రాజెక్టు చుట్టూ, సమీపంలో వేలాది విద్యుత్ మోటార్లను అక్రమంగా ఏర్పాటు చేసి నీటిని తోడేస్తున్నారు. దీనికితోడు రాచకాల్వ కట్ట అక్కడక్కడా ధ్వంసం కావడం, కాల్వలో చెట్లు పెరిగి ఉండడంతో ఎగువ నుంచి వరదనీరు ప్రవహించడం కష్టసాధ్యంగా మారింది. ఇదిలా ఉండగా ప్రాజెక్టు ఆవరణలో ఏర్పాటు చేసిన వ్యవసాయ బావుల ద్వారా నీటిని ఎగువ భాగానికి తరలిస్తుండడంతో నీటిమట్టం కనిష్ఠ స్థాయికి పడిపోయింది. నిజాం నవాబుల కాలంలో 1908లో శాలిగౌరారం చెరువును ప్రాజెక్టుగా తీర్చిదిద్దారు. అందులో భాగంగానే మూసీనదిపై ప్రస్తుత రామన్నపేట మండలం పల్లివాడ వద్ద ఆనకట్ట, హెడ్‌రెగ్యులేటర్ నిర్మించారు. ఈ హెడ్‌రెగ్యులేటర్ నుంచి శాలి గౌరారం ప్రాజెక్టు వరకు సుమారు 30 కిలోమీటర్ల పొడవునా రాచకాల్వను తవ్వారు. దీనిద్వారా ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చి చేరుతుంది. ప్రస్తుతం సాగుకు విడుదల చేసేంత నీరులేకపోవడంతో ఆయకట్టులోని భూముల్లో సాగు పనులు మొదలు పెట్టక బీళ్లుగా దర్శనమిస్తున్నాయి.

ప్రాజెక్టు స్వరూపం

విస్తీర్ణం	1,200 ఎకరాలు
(శిఖం 700.. పట్టా భూములు 500)	
నీటినిల్వ సామర్థ్యం	21 అడుగులు
ఆయకట్టు	5వేల ఎకరాలు

ఐదు వేల ఎకరాల ఆయకట్టు

ప్రాజెక్టు పరిధిలో మండలంలోని శాలిగౌరారం, తిరుమలరాయునిగూడెం, రామగిరి, శాలిలింగోటం, అంబారిపేట, గురుజాల, అడ్లూరు, ఊట్కూరు, బండమీదిగూడెం గ్రామాల్లో 5 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇప్పటి వరకు ప్రాజెక్టులో నీటినిల్వ లేకపోవడం, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వరదనీరు వచ్చి చేరుతుండడంతో వానాకాలం పంటకు సాగునీరు అందుతుందో లేదో అని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికిప్పుడు సాగునీటి విడుదల జరిగినా ఆయకట్టు చివరికి సాగునీరందేందుకు కనీసం రెండు వారాల సమయం పడుతుంది. ఇప్పటికే వానాకాలం పంటకు వరినార్లు పోసుకునే సమయం దాటిపోనుండడంతో ఆయకట్టు రైతులు అయోమయంలో పడుతున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల కురిసిన వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టు నీటిమట్టం 10 అడుగులకు చేరుకుంది. దీంతో రైతులు ఈ సీజన్‌లో వరిసాగుకు నీరందుతుందనే కొన ఆశతో ఉన్నారు.

అంతంత మాత్రంగానే ప్రాజెక్టు అభివృద్ధి పనులు..

ప్రాజెక్టులు శాలిగౌరారం ప్రాజెక్టు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5.50 కోట్ల నిధులు మంజూరు చేసింది. దీంతో సదరు కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి వాటిని పూర్తి చేయాల్సిన గడువు ముగిసినా అంతంత మాత్రంగానే చేయించారు. ప్రాజెక్టు అభివృద్ధి పనుల నిర్వహణపై సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం, పాలకులు సైతం పట్టించుకోకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. దీంతో రాచకాల్వ పనులు సక్రమంగా నాణ్యతగా చేపట్టకపోవడంతో ప్రాజెక్టు అభివృద్ధి ‘ఎక్కడ వేసిన గొంగళి అక్కడే’ అన్నట్టుగా ఉంది. దీంతో ప్రాజెక్టులోకి మూసీనది నుంచి వచ్చే వరదనీరు రాకుండా పోయింది.

సాగుకు సరిపడా నీరు చేరగానే..



శాలిగౌరారం ప్రాజెక్టులో ప్రస్తుతం 10 అడుగుల నీరు నిల్వ ఉంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో ప్రస్తుతం ప్రాజెక్టులోకి వరదనీరు వచ్చి చేరుతుంది. పంటసాగుకు సరిపడా నీటినిల్వ చేరగానే ప్రాజెక్టు నుంచి నీటివిడుదల చేస్తాం.

– రాములు, ఇరిగేషన్ ఏఈ, శాలిగౌరారం ప్రాజెక్టు

పట్టించుకునేనాథుడు లేడు



గత కొన్నేళ్లుగా శాలిగౌరారం ప్రాజెక్టు వేసవి కాలంలోనే పూర్తిస్థాయిలో నిండుతుంది. హైదరాబాద్ నుంచి మూసీనది ద్వారా వచ్చే వరదతోనే ప్రాజెక్టులోకి నీరువచ్చి చేరుతుంది. కానీ ఈసారి ప్రాజెక్టులోకి నీరువచ్చే విషయాన్ని పట్టించుకున్ననాథుడే లేడు. అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేయడంతోనే ఈసారి పంటను కోల్పోవాల్సి వచ్చింది. ఇదే పరిస్థితి కొనసాగితే ముందుముందు రైతులు పంటలు పండించుకోవడం కష్టమే.

– చిత్తలూరి శ్రీనివాసులు, రైతు, శాలిగౌరారం

నీటి విడుదల చేయకపోతే వలసలు తప్పవు



శాలిగౌరారం ప్రాజెక్టుపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నాం. ప్రాజెక్టులో నీరు లేకపోవడంతో భూములన్నీ బీడ్లుగానే ఉంచాం. సకాలంలో ప్రాజెక్టులోకి నీరువచ్చి ఉంటే ఇప్పటికే నాట్లు వేసేవాళ్లం. వానాకాలం పంటకు నార్లుపోసుకునే అదును దాటిపోయింది. ప్రాజెక్టు నుంచి నీటివిడుదల ఉంటుందో.. లేదోనని అయోమయంలో ఉన్నాం. నీటి విడుదల చేయకపోతే పనులు లేక పంటలు పండక బతుకుదెరువు కోసం వలసలు పోక తప్పదు.

– కంది నాగరాజు, రైతు, శాలిగౌరారం

ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి

- ఎస్పీ అపూర్వరావు



డిండిలో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ అపూర్వరావు

డిండి,చందంపేట: తమ సమస్యలను విన్నవించేందుకు పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని జిల్లా ఎస్పీ అపూర్వరావు సూచించారు. ఆదివారం దేవరకొండ నియోజకవర్గంలోని డిండి సర్కిల్‌లో గల డిండి, చందంపేట, నేరడుగొమ్ము మండలాల పోలీస్‌స్టేషన్లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా స్టేషన్లలో పలు రికార్డులను పరిశీలించి సిబ్బంది వివరాలు, నేర సహిత ప్రాంతాలు, శాంతిభద్రత వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరిస్తూ బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూడాలన్నారు. క్రైం రేటు తగ్గించేందుకు దొంగతనాలు జరగకుండా పగలు, రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. ఆమె వెంట జిల్లా అడిషనల్ ఎస్పీ ఆర్‌కె.ప్రసాద్ రావు, దేవరకొండ డీఎస్పీ గిరిధర్, సీఐ.సురేష్, ఎస్ఐలుసైదులు, క్రాంతికుమార్, రాజు ఉన్నారు.

దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి



ఇందిరమ్మ కాలనీలో దరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

మిర్యాలగూడ: మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో ఇళ్ల, స్థలాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం తెచ్చిన 58, 59 జీఓల ప్రకారం ప్రజలు చేసుకున్న దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ, ప్రకాశ్‌నగర్ కాలనీల్లో దరఖాస్తులను పరిశీలించి ఆయన మాట్లాడారు. పట్టణ పరిధిలో మొత్తం 1,368 దరఖాస్తులు అందాయని, వీటి పరిశీలన కోసం ఐదుగురు తహసీల్దార్లను నియమించినట్లు పేర్కొన్నారు. విచారణ అనంతరం ప్రభుత్వ నిర్దేశిత రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆయన వెంట ఆర్డీఓ చెన్నయ్య, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, అనిల్‌కుమార్ ఉన్నారు.

న్యాక్ గుర్తింపుతో కొత్త కోర్సులకు అవకాశం



సమావేశంలో మాట్లాడుతున్న ధర్మానాయక్

రామగిరి(నల్లగొండ): న్యాక్ గుర్తింపుతో కొత్త కోర్సులను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.ధర్మానాయక్ అన్నారు. ఆదివారం నల్లగొండలో ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ స్టడీ సెంటర్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 10 అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ స్టడీ సెంటర్‌ను ఈనెల 25న న్యాక్ బృందం సందర్శించనున్నట్లు పేర్కొన్నారు. యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. ఈ సమావేశంలో నల్లగొండ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ అంతటి శ్రీనివాస్, డాక్టర్ రాజా రామ్, సిబ్బంది రేఖ్యానాయక్, రమేష్‌నాయక్, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రీశుడికి సంప్రదాయ పూజలు

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఆదివారం సంప్రదాయ పూజలు కొనసాగాయి. వేకువజామున ప్రధానాలయాన్ని తెరిచినన ఆచార్యులు సుప్రభాత సేవ చేపట్టారు. అనంతరం స్వయంభూలకు బిందేతీర్థం, ఆరాధన, బాలభోగం, నిజాభిషేకం, సహస్రనామార్చన గావించి తులసీ దళాలతో అర్చించారు. ఇక ప్రథమ ప్రాకార మండపంలో శ్రీసుదర్శన నారసింహ హోమం, గజవాహన సేవ, నిత్యకల్యాణం, జోడుసేవలు, ముఖ మండపంలో సువర్ణ పుష్పార్చన తదితర కైంకర్యాలు నిర్వహించారు. రాత్రి శ్రీస్వామి వారికి శయనోత్సవం నిర్వహించి ఆలయాన్ని ద్వార బంధనం చేశారు. నిత్యకల్యాణం, వేద ఆశీర్వచన పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై క్రైస్తవుల నిరసన



మణిపూర్‌లో మహిళలపై జరిగిన హత్యాకాండను నిరసిస్తూ ఆదివారం హాలియా పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవ సంఘం నాయకులు

చెల్లింపులన్నీ ఆన్‌లైన్‌లోనే..

ఇకనుంచి గ్రామ పంచాయతీల్లోనూ నగదు రహిత సేవలు

- అందుబాటులోకి తేవాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయం
- ఆగస్టు రెండోవారం తర్వాత అమలు చేసే అవకాశం
- ప్రజలకు సులభతరం కానున్న పన్నుల చెల్లింపులు



నల్లగొండ: గ్రామ పంచాయతీల్లో ఇంటి, నల్లా పన్నులు, ఇతర అనుమతులకు సంబంధించిన చెల్లింపులు ఇకనుంచి నగదు రహితం కానున్నాయి. ఇప్పటి వరకు వివిధ పన్నులను గ్రామ పంచాయతీల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నగదు రూపేనా వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం అంతా డిజిటల్ మయమై.. కూరగాయలు మొదలుకొని ఏ వస్తువు కొనుగోలు చేసినా స్మార్ట్ ఫోన్ల ద్వారా యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలు వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీల్లో కూడా ఆగస్టు 15 తర్వాత నుంచి నగదు రహిత సేవలుఅందించాలని కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. పంచాయతీల్లో యూపీఐ సేవలు (డిజిటల్ సేవలు) అందుబాటులోకి తెస్తే గ్రామీణ ప్రజలకు వివిధ పన్నుల చెల్లింపులు సులభతరం కానున్నాయి.

ఇప్పటికే ఈ–పంచాయతీల్లో ఆన్‌లైన్ సేవలు..

జిల్లాలోని కొన్ని గ్రామ పంచాయతీల్లో చెల్లింపులు ఆన్‌లైన్‌లోనే చేస్తున్నారు. ఈ–పంచాయత్ సిటిజన్ సర్వీస్‌లో వెళ్లి ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించి ఇంటి పన్ను, బిల్డింగ్‌కు సంబంధించిన పర్మిషన్ల చెల్లింపులు చేస్తున్నారు. దీనిద్వారా జిల్లాలోని ఈ పంచాయతీల్లో సిటిజన్ సర్వీస్ ద్వారా సంవత్సరానికి దాదాపు రూ.40లక్షల పైచిలుకు ఆన్‌లైన్ చెల్లింపులు జరుగుతున్నాయి. ఈ చెల్లింపులు నేరుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అకౌంట్‌లో డబ్బులు జమ అవుతున్నాయి. వాటన్నింటిని 3 మాసాలకు ఒకసారి అధికారులు ఆయా జిల్లాల్లోని సంబంధిత గ్రామ పంచాయతీల్లో డబ్బులను జమ చేస్తూ వస్తున్నారు. అంటే ప్రస్తుతం ఆన్‌లైన్‌లో చెల్లిస్తే 3 మాసాల తర్వాత ఆ డబ్బు సంబంధిత గ్రామ పంచాయతీల్లో జమ అవుతున్న పరిస్థితి. అయితే దీన్ని అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం యూపీఐ సేవలు అందుబాటులోకి తెస్తుంది. ఈ విధానం ద్వారా నేరుగా ఆయా గ్రామ పంచాతీల ఖాతాల్లోనే డబ్బులు జమ అవుతాయి. ఈ విధానం అమలులోకి వస్తే ఇటు పంచాయతీ సిబ్బందికి.. అటు ప్రజలకు కూడా మేలు జరగనుంది. అంతేకాక మ్యానువల్ పద్ధతిన పంచాయతీల్లో డబ్బులు వసూలు చేయడం సొంతానికి వాడుకోవడం లాంటి వాటికి కూడా చెక్ పడనుంది.

కరోనా తర్వాత పెరిగిన డిజిటల్ చెల్లింపులు..

కరోనా తర్వాత డిజిటల్ సేవలు బాగా పెరిగిపోయాయి. ఒకరి నుంచి మరొకరు నగదు తీసుకుంటే కరోనా వ్యాప్తి చెందుతుందన్న ఉద్దేశంతో అప్పట్లో డిజిటల్ సేవలను ప్రోత్సహించారు. దీంతో యూపీఐ సేవలు బాగా విస్తరించాయి. ఇడ్లీ బండి వ్యాపారం మొదలుకొని పెద్ద వ్యాపారం వరకు యూపీఐ (ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం) సేవలు వినియోగిస్తున్నారు. దీంతో చిల్లర సమస్యకు చెక్ పడడంతో గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ సేవలు విస్తతమయ్యాయి. ఇందులో భాగంగానే గ్రామ పంచాయతీల్లోనూ చెల్లింపులు కూడా డిజిటల్ విధానం అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఆదేశాలు రావాల్సి ఉంది

ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో మాత్రమే ఈ–పంచాయతీ సిటిజన్ సర్వీస్ ద్వారా ఆన్‌లైన్ విధానంలో పన్నులు చెల్లిస్తున్నారు. అయితే యూపీఐ డిజిటల్ సేవలను గ్రామ పంచాయతీల్లో అమలు చేసే విషయమై ఏ విధంగా చేస్తారన్నదానిపై అధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు రావాల్సి ఉంది.

– విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి, నల్లగొండ

క్లుప్తంగా

సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే నోముల భగత్



సీఎం కేసీఆర్‌కు సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గం లోని పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ హైదరాబాద్‌లో సీఎం కేసీఆర్‌ను ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. సాగర్ నియోజకవర్గంలోని పెండింగ్ పనులకు సంబంధించిన సమస్యలను త్వరగా పరిష్క రించాలని కోరారు. స్పందించిన సీఎం కేసీఆర్ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే భగత్ తెలిపారు.

మట్టపల్లిలో నృసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి దేవాలయంలో శ్రీలక్ష్మీ నృసింహస్వామి నిత్య కల్యాణాన్ని ఆదివారం అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా నిర్వ హించారు. ఆలయంలో సుప్రభాతసేవ, నిత్య అగ్నిహోత్రి, పంచామృతాభిషేకం నిర్వహిం చారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి, రాజ్యలక్ష్మీచెం చులక్ష్మి అమ్మవార్లకు అష్టోత్తర, సహస్ర, కుంకు మార్చనలు గావించారు.ప్రధాన ఆలయం లోని ముఖమండపంలో నూతన పట్టువస్త్రా లంకరణతో వధూవరులుగా అలంకరించి ఎదుర్కోళ్లమహోత్సవ సంవాదం చేపట్టారు. కల్యాణ వేడుకలో భాగంగా విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాభంధనం, పంచగవ్య ప్రాశన, రుత్విగ్వరణం, మధుపర్కపూజ, మాంగల్యధారణ, తలంబ్రాలతో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చెన్నూరు విజయ్‌కుమార్, ఈఓ నవీన్, అర్చకులు కృష్ణమాచార్యులు, పద్మనాభాచా ర్యులు, బదరీ నారాయణాచార్యులు, లక్ష్మీనర సింహమూర్తి, బ్రహ్మాచార్యులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

రామన్నపేట : రామన్నపేట మండలం అం బాబావిగూడేనికి చెందిన యువతి అదృశ్య మైంది. అంబబావిగూడేనికి చెందిన దేవన బోయిన శిరీష(19) ఈనెల 22న చౌటుప్పల్ లోని కళాశాలకు వెళ్తున్నాని చెప్పి ఇంటి నుంచి బయలు దేరింది. సాయంత్రం వరకు తిరిగి రాలేదు.ఆమె కోసం బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికారు.శిరీష ఆచూకీ లభ్యం కాకపోవ డంతో తల్లి దేవనబోయిన యాదమ్మ ఆదివా రం రామన్నపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ లక్ష్మయ్య తెలిపారు.

మోసగించిన వ్యక్తి రిమాండ్

వేములపల్లి : నిరుద్యోగులను మోసగించిన వ్యక్తిని పోలీసులు ఆదివారం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. ఎస్‌ఐ శ్రీను తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వేములపల్లి మండలం శెట్టిపాలేనికి చెందిన కోదాటి శ్రీనివాస్ ఓ టీవీ చానల్‌లో రిపోర్టర్‌గా పని చేస్తున్నాడు. శ్రీనివాస్ మూడేళ్ల క్రితం రావులపెంటకు చెందిన కందుల నాగిరెడ్డి తోపాటు పలువురు నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికాడు. వారి నుంచి రూ.42లక్షలు తీసుకున్నట్లు తెలిపారు. ఉద్యోగాలు ఇప్పించాలని పలుమార్లు కోరిన ప్పటికి పట్టించుకోకపోవడం, డబ్బులు అడి గితే ఇవ్వకపోవడం పట్ల మోసపోయామని గ్రహించిన బాధితుడు నాగిరెడ్డి పోలీసులు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు శ్రీనివాస్‌ను మిర్యాలగూడ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

కొడుకా.. ఎక్కడున్నావురా?

తల్లిదండ్రుల కన్నీటి ఘోష

- సంగారెడ్డిలో 17న అదృశ్యమైన బీటెక్ విద్యార్థి .. 18న వైజాగ్‌లో ప్రత్యక్షం
- ఆచూకీ తెలుసుకునేందుకు 60మంది పోలీసుల గాలింపు
- ఐదు రోజులుగా వెతుకుతున్నా దొరకని జాడ
- కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు



ఉమ్లానాయక్ ఇంటి వద్ద గుమిగూడిన బంధువులు



వైజాగ్‌లోని ఫేమస్ బేకరీలో కార్తీక్ (సీసీ టీవీ ఫుటేజీ దృశ్యం)

మిర్యాలగూడ టౌన్: కొడుకా.. ఎక్కడ ఉన్నావురా..మమ్మల్ని వదిలి ఎక్కడికి వెళ్లావు.. ఇం టికిరా.. అంటూ కన్నీరుమున్నీరవుతోంది.. ఆ గిరిజన కుటుంబం. పరీక్షల్లో తప్పావని దిగులు చెం దకు కడుపులో పెట్టుకుని చూసుకుంటాం అంటూ ఉబికి వస్తున్న కన్నీళ్లతో అభయమిస్తోంది. వివ రాల్లోకి వెళ్తే.. మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంకు తండాకు చెందిన ధనావత్ ఉమ్లా నాయక్ –సైదమ్మల దంపతులకు ఇద్దరు పిల్లలు. వీరిలో పెద్దవాడు ధనావత్ కార్తీక్, కుమార్తె సాత్విక. ధ నావత్ ఉమ్లానాయక్ వ్యవసాయ పనులు చేసుకుం టుండగా తల్లి సైదమ్మ చింతలపాలెంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో కాంట్రాక్ట్ ఉపా ధ్యాయురాలుగా పనిచేస్తోంది.

రెండు సబ్జెక్టులు తప్పాడనేనా..?

ధనావత్ కార్తీక్ సంగారెడ్డి జిల్లా కంది మండల కేం ద్రంలోని ఐఐటీ హైదరాబాద్‌లో బీటెక్ ద్వితీయ సం వత్సరం చదువుతున్నాడు. ఇటీవల విడుదలైన ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో కార్తీక్ రెండు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యాడు. అయితే, కార్తీక్ మన స్తాపం చెందాడో మరో కారణమో తెలియదు కానీ ఈ నెల 17న రాత్రి 7:40 గంటలకు కళాశాల హాస్టల్ నుంచి బయటికి వచ్చాడు. అనంతరం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ చేరుకున్నాడు. రాత్రి అక్కడే ఉండి మరు సటి రోజు ఉదయం జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ఎక్కి వైజాగ్ వెళ్లినట్లు సీసీ టీవీ ఫుటేజీలు చూపి స్తున్నాయి. 18వ తేదీ రాత్రి 9: 30గంటలకు రైలు దిగి నడుచుకుంటూ ఆర్‌కే బీచ్ వరకు వెళ్లి సమీపంలో గల ఫేమస్ బేకరీలో 10:30గంటలకు తినుబండారాలు కొను గోలు చేశాడు. అనంతరం తిరిగి బీచ్ వైపు వెళ్లి 2.38గంటల వరకు తిరిగినట్లు సీసీ ఫుటేజ్ చూయించింది.



కార్తీక్

ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో..

ఈ నెల 18న అర్ధరాత్రి దాటిన తర్వాత 2:58 గం టలకు బీచ్ సమీపంలోనే కార్తీక్ ఫోన్ స్విచ్ ఆఫ్ అయినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అక్కడి నుంచి కార్తీక్ ఎక్కడికి వెళ్లాడనేది అంతుచిక్కకపోవ డంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతు న్నారు. తమ కుమారుడి ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో అనుమానం వచ్చిన తల్లిదం డ్రులు ఈ నెల 19న సంగారెడ్డిలోని ఐఐటీ కళాశాలకు వెళ్లి విషయం ప్రిన్సిపాల్ దృష్టి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదు. దీంతో తల్లిదండ్రులు సంగారెడ్డి లోని కంది పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అప్పటికే వైజాగ్‌లో ఉన్న వారి బంధువులకు సమాచారం ఇచ్చిన ఉమ్లా నాయక్–సైదమ్మలు 21న వైజాగ్‌కు వెళ్లారు. ఈ విషయంపై కుటుంబ సభ్యులు వైజాగ్ పోలీసులను ఆశ్రయించగా 60మంది బృందాలుగా ఏర్పడి కార్తీక్ కోసం ఐదు రోజులుగా ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.

గుండెలు బాదుకుంటున్న నాయనమ్మ, తాతయ్య

నాకు ఒక్కడే కుమారుడు, నా కుమారుడికి ఒక్కడే కుమారుడు అంటూ కార్తీక్ నాయనమ్మ –తాతయ్య ధర్మి, వాలు కన్నీరుమున్నీరవుతు న్నారు. కార్తీక్ అదృశ్యం అయినప్పటి నుంచి బంధువులు వస్తుండటంతో వారి కన్నీటిని అపడం ఎవరితరం కావడం లేదు. మనుమడా ఎక్కడా ఉన్నా రా.. అయ్యా అంటూ గుండెలు బాదుకుంటూ రోదిస్తున్న తీరు పలువురిని కం టతడి పెట్టించింది.



రోదిస్తున్న కార్తీక్ నాయనమ్మ, తాతయ్య

'సాగర్' ఆలయాల్లో వరుస చోరీలు

- పోలీసులకు సవాల్‌గా మారిన కేసులు
- తాజాగా మరో రెండింటిలో దొంగతనం

నాగార్జునసాగర్: నందికొండలోని దేవాలయాల్లో జరుగుతున్న వరుస చోరీలు పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. నాలుగు నెలల్లో నాలుగు ఆలయాల్లో దొంగతనానికి పాల్పడిన దుం డగులు పోలీసుల సవాల్‌గా మారారు. గత ఏప్రిల్ నెలలో పైలాన్‌కాలనీలోని పోచమ్మ ఆలయంలోకి చొరబడి హుండీ పగుల గొట్టి భక్తుల కానుకలు అప హరించుకుపోయారు. అదే నెలలో హిల్‌కాలనీలోని అయ్యప్ప స్వామి ఆలయంలో రాత్రి వేళ గుడి గడి యతీసి,తాళం పగుల గొట్టి హుండీలోని నగదు ఎత్తుకెళ్లారు. జూన్‌మాసంలో డౌన్‌పార్కు ముత్యాల మ్మ ఆలయంలో 50తులాల వెండి ఆభరణాలు, తులం బంగారు అభరణాలు చోరీ చేశారు. అయ్య ప్ప స్వామి హుండీ పగుల కొడుతున్న సమయంలో సీసీ కెమెరాలలో చిత్రాలు నమోదయ్యాయి.

మరో రెండు ఆలయాల్లో..

శనివారం రాత్రి డౌన్‌పార్కు ముత్యాలమ్మ ఆలయం తో పాటు సత్యనారాయణస్వామి ఆలయంలో దుం డగులు చోరీకి పాల్పడ్డారు. సత్యనారాయణస్వామి ఆలయంలోని గర్భగుడికి ఉన్న తాళాన్ని కోసి తలు పులు తెరిచారు. అందులోని స్వామివారిని నిలువు దోపిడీ చేశారు. మూలవిరాట్ అరకిలో వెండి కిరీటం, అరకిలో వెండి శంకు, చక్రాలు, కిలో వెండి తో చేసిన అమ్మవారి కిరీటం, అభయహస్తం కటహ స్తం, అరకిలో వెండి ఉత్సవరుల కిరీటాలు, గోదా దేవి మూలవిరాట్ అమ్మవారి అరకిలో వెండి కిరీ టం, కిలో వెండి శటగోపం, కిలో వెండి పళ్లెం, వెం డితో తయారు చేసిన అమ్మవారి పాదాలు, తీర్థపు గిన్నె, వెండి చెంబులు, వెండి పడగ, వెండి పూల దండలు, ఉద్ధరిణి సుమారుగా 12కిలోల వెండి అభరణాలు,బంగారు పుస్తె అపహరణకు గురైనట్లు గా ఆలయం చైర్మన్ మేరెడ్డి నారాయణరెడ్డి పోలీసు లకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.



హిల్‌కాలనీలోని సత్యనారాయణస్వామి ఆలయంలో ఆధారాలు సేకరిస్తున్న క్లూస్‌టీం

రంగంలోకి దిగిన క్లూస్ టీం..

ఉదయాన్నే పూజారి చూసి చైర్మన్‌కు సమాచార మివ్వడంతో చోరీ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో చైర్మన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలాన్ని సీఐ బీసన్న, ఎస్‌ఐ సురేష్‌లు పరిశీలించారు. క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. త్వరలో దొంగలను పట్టుకుంటామని సీఐ బీసన్న తెలిపారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సురేష్ తెలిపారు.

సూర్యక్షేత్రంలో కనువిందు చేస్తున్న బ్రహ్మపుష్పం

- ఏడాదిలో ఒక్కసారి మాత్రమే వికసించనున్న పుష్పాలు

అర్వపల్లి: రాష్ట్రంలోని తొలి సూర్యక్షేత్రమైన జాజిరె డ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని అఖండజ్యో తిస్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆవ రణలో విరబూసిన బ్రహ్మపుష్పాలు చూపరులను కనువిందు చేస్తున్నాయి. ఈ మొక్క ఏడాదిలో ఒక్కసారి మత్రమే పూలు పూస్తుంది. ఈ మొక్క కాండానికి నాలుగు తలలు నాలుగు వైపులా ఉండ గా తలకు ఒకటి చొప్పున నాలుగు పూలు ప్రస్తుతం పూసాయి. ఈపూలు నాలుగైదు రోజులు మాత్రమే ఉంటాయని ఆ తర్వాత రాలిపోతాయని సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్ రెడ్డి తెలిపారు. ఈ క్షేత్రాన్ని శనివారం సందర్శిం చిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి ఈ బ్రహ్మపుష్పం పూలను చూసి తన సెల్ కెమె రాలో బంధించుకున్నారు. క్షేత్రానికి వచ్చే భక్తులు కూడా ఆసక్తిగా ఈ పూలను చూస్తూ ఫొటోలు తీసు కొని వెళుతున్నారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేకం గా ఈ బ్రహ్మపుష్పం మొక్కను తెచ్చి పెంచుతు న్నట్లు జనార్దన్‌రెడ్డి చెప్పారు.



సూర్యక్షేత్రంలో ఒకే కాండానికి నాలుగు తలలుగా పూసిన బ్రహ్మపుష్పం

సోదరుడి చేతిలో గాయపడిన వ్యక్తి మృతి

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట) : సోదరుడి చేతిలో గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్మకూర్(ఎస్) మండ లం మక్తాకొత్తగూడెం గ్రామానికి చెందిన తిప్పర్తి వెంకన్న, తిప్పర్తి నాగయ్య అన్నదమ్ములు. వీరికి గ్రామంలో ఉన్న ఎకరం భూమి విషయంలో ఈనెల 2వ తేదీన ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో వెంకన్నపై తమ్ముడు నాగయ్య, అతడి భార్య నాగమ్మ గొడ్డలితో దాడి చేశారు. దీంతో వెంకన్న మెడపై తీవ్ర గాయం కావడంతో కుటుంబ సభ్యు లు సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి ఖమ్మం, గాంధీ ఆస్పత్రికి తీసుకె ళ్లారు. వెంకన్న ఆరోగ్య పరిస్థితిలో పురోగతి లేక పోవడంతో తిరిగి ఈనెల 22న సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకురాగా చికిత్స పొం దుతూ మృతిచెందాడు. మృతుడికి ఇద్దరు కుమా రులు ఉన్నారు. మృతుడు వెంకన్న పెద్ద కుమా రుడు ఏడుకొండలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెం కట్‌రెడ్డి తెలిపారు.

లారీ బోల్తా...డ్రైవర్‌కు గాయాలు

చివ్వెంల(సూర్యాపేట) : లారీ అదుపుతప్పి బోల్తా కొట్టడంతో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు ఐరన్ లోడ్‌తో వెళ్తున్న లారీ మార్గమధ్యలో చివ్వెంల మండలం రోళ్లబండ తం డా గ్రామ శివారులోకి రాగానే ముందు టైర్లు పేలిపోయాయి. దీంతో లారీ అదుపు తప్పి రహ దారి పక్కన ఉన్న సర్వీస్‌రోడ్డుపైకి దూసుకెళ్లి బోల్తాకొట్టింది. ఈ ప్రమాదంలో సూర్యాపేటకు చెందిన లారీ డ్రైవర్ రవికి కాళ్లు, చేతులకు గాయా లయ్యాయి. స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆస్పత్రికి తరలించారు.

మూసీకి కొనసాగుతున్న ఇన్‌ఫ్లో



మూసీ గేట్ల ద్వారా దిగువకు పోతున్న నీరు

- మూడు గేట్ల ద్వారా నీటి విడుదల

కేతేపల్లి : వారం రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మూసీ ప్రాజెక్టుకు ఎగువ నుం చి ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. దీంతో ఆదివారం అధికారులు ప్రాజెక్టు మూడు గేట్లను ఎత్తి వరద నీటిని దిగువకు వదులుతున్నారు. రిజర్వాయర్‌లో గరిష్ఠ నీటిమట్టం 645 అడుగులు కాగా ఆదివారం సాయంత్రానికి 641.90 అడుగుల నీరు ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి 4,027క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. ఇంకా వర్షాలు ఉన్న నేప థ్యంలో అధికారులు ప్రాజెక్టులో నీటి నిల్వలను తక్కువగా ఉంచుతున్నారు. దీంతో శనివారం ఎత్తి ఉంచిన మూడు క్రస్టు గేట్లను యథావిధిగా ఉంచి 3,700 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతు న్నారు. కుడి, ఎడమ కాల్వలకు 327 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గేట్ల ద్వారా, కాల్వలకు మొత్తం 4,027 క్యూసెక్కుల నీరు విడుదలవుతోం ది. మూసీ రిజర్వాయర్‌లో పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 4.46 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.67 టీఎంసీల నీరు నిల్వ ఉందని అధికారులు తెలిపారు.





● మయూరాల సందడి

ప్రకృతి సోయగానికి మయూరాలు పరవశించి పోతున్నాయి. వానాకాలం కావడంతో పచ్చందాలు పులుముకున్న అడవులు, కొండలు, కోనల చెంత సంచరిస్తూ సందడి చేస్తున్నాయి. యాదగిరిగుట్ట మండలం మల్లాపురంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పచ్చని చెట్లలో తిరుగుతూ అటుగా వెళ్లే ప్రయాణికులను ఆకట్టుకుంటున్నాయి.

– సాక్షి ఫొటోగ్రాఫర్ యాదాద్రిభువనగిరి

యాదాద్రిలో ప్రముఖుల పూజలు





ఐపీఎస్ తరుణ్ జోషి, వైజయంతి దంపతులకు లడ్డూ ప్రసాదం ఇస్తున్న ఆలయాధికారి

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని ఐపీఎస్ తరుణ్ జోషి, రాష్ట్ర ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్ వైజయంతి ఆదివారం వేర్వేరుగా దర్శించుకు న్నారు. ఆచార్యులు వీరికి సంప్రదాయంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వయంభూ లను దర్శించుకొని పూజలు చేశారు. స్వామి వారిని దర్శించుకున్న వీరికి ఆచార్యులు వేద ఆశీర్వచనం చేయగా, అధికారులు లడ్డూ ప్రసాదం అందజేశారు.

గుర్తుతెలియని వృద్ధుడు మృతి

నల్లగొండ క్రైం : అనారోగ్యంతో బాధపడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుర్తుతె లియని వృద్ధుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సుమారు 50ఏళ్ల వయసున్న వృద్ధుడు కనగల్ మండలం దర్వేశిపురం ఆలయ పరిసరాల్లో అనారోగ్యంతో బాధపడుతూ లేవలేని స్థితిలో ఉన్నాడు. స్థానికు లు గమనించి అతడిని అం బులెన్స్‌లో నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించ గా చికిత్స పొందుతూ సాయంత్రం మృతిచెం దాడని ఏఎస్‌ఐ రఘుమారెడ్డి తెలిపారు.



గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం

యాదగిరిగుట్టలో శ్రీభూ వరాహ మహాయజ్ఞం



యజ్ఞం నిర్వహిస్తున్న ఆచార్యులు



తూర్పురాజగోపురం ముందు హనుమాన్ చాలీసా భజన చేస్తున్న టీఆర్‌ఎస్వీ ప్రసాద్ బృందం

యాదగిరిగుట్ట: భూ, గృహ, నిర్మాణ, వ్యవసాయ అనుకూలత, పర్యావరణ పరిరక్షణకు యాదగిరిగు ట్టలో డాక్టర్ పీటీజీఎస్ కిషోర్‌స్వామి దంపతుల ఆధ్వర్యంలో జీఎంఆర్ బృందావన్ సమక్షంలో అష్టోత్తర శత (108) కుండాత్మక విశ్వశాంతి శ్రీ భూ వరాహ మహా యజ్ఞాన్ని ఆదివారం వైభవంగా నిర్వ హించారు. ఉదయం 6గంటలకు శ్రీవారి సుప్ర భాతం, ప్రాతః కాల పూజ, సేవకాలం, బాలభోగం నివేదన, మంగళాశాసనములు, తీర్థ ప్రసాదం వం టి కార్యక్రమాలు జరిపించారు. 8గంటలకు ద్వార తోరణాది పూజ, మహా కుంభ ఆవాహనం, ఆరాధన, అగ్ని ప్రతిష్ఠ, శాంతి పాఠం, వేదాది పారా యణం, జపములు నిర్వహించారు. 9గంటల నుం చి యజమానులకు సంకల్పం, పంచగవ్య ప్రాశన ము, కంకణ ధారణ, మూలమంత్ర హోమములు, ప్రత్యేక భూ వరాహ పూజలు చేపట్టారు. మధ్యా హ్నం 12గంటలకు మహా పూర్ణాహుతి, మహా నైవే ద్యం, మంగళాశాసనములు, వేద విన్నపాలు, దేవ తోద్వాసన, మహాకుంభ సంప్రోక్షణ, ఆచార్యాది సన్మానం, వేద ఆశీర్వచనము, తీర్థ ప్రసాద వినియోగం చేసి ఉత్సవానికి సమాప్తి పలికారు. ఈ వేడుకలో విష్ణువర్ధన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

యాదాద్రి కొండపై హనుమాన్ చాలీసా భజన

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆల యంలో ఆదివారం ఖమ్మం జిల్లా ఎస్.ఎస్వీ రామగిరి దేవాలయానికి చెందిన టీఆర్‌ఎస్వీ ప్రసాద్ బృందం ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా భజన చేసి కోలాటం ఆడారు. 45మంది బృందం సభ్యులు ఆలయ తూర్పు రాజగోపురం ముందు గంట పాటు హను మాన్ చాలీస్ భజన చేసి, కోలాటం ఆడి భక్తు లను ఆకట్టుకున్నారు.

కారును ఢీకొన్న లారీ.. వ్యక్తి దుర్మరణం

- ఇద్దరికి తీవ్ర గాయాలు

పెద్దవూర : కారును లారీ ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతిచెందగా మరో ఇద్ద రికి గాయాలయ్యాయి. పెద్దవూర మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసు కున్న ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాల గూడ పట్టణానికి చెందిన పిల్లి శంకర్ (39) తన బంధువులు వెలిమినేటి మైసయ్య, సిలోజు వెంకటరమణతో కలిసి కారులో దేవరకొండకు బయ లుదేరారు. పెద్దవూర మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ ముం దుకు రాగానే ఎదురుగా అతి వేగంగా వస్తున్న లారీ వీరి కారును ఢీకొట్టిం ది. దీంతో కారు నడుపుతున్న శంకర్ అందులోనే ఇరుక్కుని అక్కడికక్కడే మృతిచెందగా, మైసయ్య, వెంకటరమణకు తీవ్ర గాయాలయ్యాయి. శంకర్ మృతదేహాన్ని అర్ధగంటకు పైగా కష్టపడి తాళ్ల సాయంతో బయటకు తీశారు. తీవ్ర గాయాలైన ఇద్దరిని చికిత్స నిమిత్తం నల్లగొండ జిల్లా ఆస్పత్రికి తరలిం చారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం శంకర్ మృతదేహాన్ని నాగార్జునసాగర్ కమలానెహ్రూ ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య రాధిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ ఆనందయోగి తెలిపారు.

దాడిలో గాయపడిన వ్యక్తి మృతి

నాగారం : దాడిలో గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృ తిచెందాడు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన బోయినపల్లి నవీన్ ట్రాక్టర్ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 14న నవీన్ ట్రాక్టర్ నడుపు కుంటూ వెళ్తూ గ్రామానికి చెందిన కొమిరె అల్లయ్య ఇంటి ముందు ఉన్న నల్లాపైపును విరగొట్టాడు. ఈ విషయంపై అల్లయ్య కుటుంబ సభ్యులు అదే రోజు సాయంత్రం సమయంలో నవీన్ అడిగారు. దీనికి ఆగ్రహించిన నవీన్ తన సోదరుడు బోయినపల్లి నాగరాజు, గ్రామానికి చెందిన వేల్పుల వెం కన్న, యామండ్ల అక్షయ్‌లతో కలిసి కొమిరె అల్లయ్యపై దాడి చేసి కొట్టారు. ఈ ఘటనలో అల్లయ్య మెడ, వెన్నుపూసకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుం బ సభ్యులు అతడిని హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతిచెందాడు. అల్లయ్యపై దాడికి పాల్పడిన వ్యక్తులపై ఇప్పటికే కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్‌ఐ ముత్తయ్య తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



తిరుమలగిరిలో ర్యాలీగా పాఠశాలకు వెళ్తున్న పూర్వ విద్యార్థులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల 1982–83 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో సమ్మేళనమ య్యారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిం చిన అనంతరం పాఠశాలలో సమ్మేళనాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా 40 సంవత్సరాల మధురానుభూతులను ఒకరికి ఒకరు పంచుకు న్నారు. అనంతరం గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

కల్తీనా.. నాసిరకమా.. ఫోర్టిఫైడా..?

- రేషన్ బియ్యంపై ఎన్నో అనుమానాలు
- నీటిలో పోస్తే తేలుతున్నాయంటున్న మహిళలు

మద్దిగూడ: ఇటీవల పంపిణీ చేసిన రేషన్‌లో కల్తీ బియ్యం వచ్చాయని మహిళలు వాపో తున్నారు. మద్రిగూఐడ మం డలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన పలువురు మహిళలు శనివారం తెచ్చుకున్న రేషన్ బియ్యాన్ని వండేందుకు నీటిలో పోయగా తేలుతుండడంతో అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బియ్యం వండిన ప్పటికీ ఎక్కువ పాడవు, అన్నం దొడ్డుగా ఉండడం తో అవి కల్తీనా, నాసిరకమా, ప్లాస్టిక్ బియ్యమా అర్థం కాక సతమతమవుతున్నారు. ప్లాస్టిక్ బియ్యం కాదని ప్రభుత్వం పోషక విలువలతో కూడిన ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా చేస్తుందని పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయమై తహసీల్దార్ వెంక టేశ్వర్లును ఫోన్‌లో సంప్రదించగా స్పందించలే దు.డిప్యూటీ తహసీల్దార్ జూటూరు తారకరామన్ తమ దృష్టికి రాలేదని తెలిపారు.



రేషన్ బియ్యం